ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 21 జూన్, 2026 | పేజీలు :08

## ఎస్‌సి, ఎస్‌టి సమస్యల పరిష్కారానికి చర్యలు



## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో
# బీఎల్ఎలదే కీలక పాత్ర

### ప్రతీ అర్హ ఓటరు జాబితాలో ఉండేలా సహకరించాలి : హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) క్రియాశీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు.ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి శనివారం హనుమకొండలోని లాల్ బహదూర్ కళాశాలలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ఓటర్ల జాబితా సంపూర్ణంగా, పారదర్శకంగా రూపొందేందుకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో పాటు బూత్ లెవల్ ఏజెంట్ల బాధ్యత కూడా ఎంతో కీలకమని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నుంచి మిస్ కాకుండా ప్రతి ఇంటికి వెళ్లి సంబంధిత ఫారాలను అందజేసి నమోదు ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారినవారు లేదా ఒకే వ్యక్తి పేరు రెండుసార్లు నమోదైన సందర్భాల్లో మాత్రమే పేర్ల తొలగింపు చేపడతామని స్పష్టం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియకు ఈ తొలగింపులకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఓటర్లకు కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు లేదా సందేహాలు ఉన్నా వాటి పరిష్కారం కోసం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే ప్రతి గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, కార్యక్రమానికి సంబంధించిన సందేహాలు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరిస్తామని చెప్పారు. బీఎల్ఏలు తమకు ఎదురయ్యే సమస్యలను ఈ సమావేశాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అవసరాన్ని బట్టి అదనపు బూత్‌ల ఏర్పాటు కూడా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలు, అనుసరించాల్సిన ప్రక్రియలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల నమోదు, ధృవీకరణ, ఫారాల నిర్వహణ, అర్హత ప్రమాణాలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలు వంటి అంశాలను వివరంగా వివరించారు. అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) వ్యక్తం చేసిన సందేహాలకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, బూత్ లెవల్ ఏజెంట్లు, ఎన్నికల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



వివరాలు మెయిన్‌లో...

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు



మెయిన్‌లో...

## నీట్ పరీక్షా కేంద్రాన్ని ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం / వరంగల్ :**జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణ సందర్భంగా వరంగల్‌లోని సికెఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్షకు హాజరైన విద్యార్థులకు అవసరమైన తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్షా కేంద్రంలో మొత్తం 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వారి కోసం 20 పరీక్షా గదులను ఏర్పాటు చేశారు.పరీక్ష నిర్వహణకు 40 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అన్ని గదుల్లో జామర్లు ఏర్పాటు చేయడంతో పాటు, 35 సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టారు.అభ్యర్థులకు ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి ప్రవేశానికి అనుమతి కలదని, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు పరీక్షా నిర్వహించడం జరుగుతుందని, దివ్యంగులకు 6.16 వరకు పరీక్షా నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, పరీక్ష నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.పరీక్ష సజావుగా నిర్వహించబడేందుకు తీసుకున్న ఏర్పాట్లపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

## బీరంగూడ ,భ్రమరాంబ,మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి ,ఎంపి దంపతులు

**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం :** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిదిలోని చారిత్రాత్మక బీరం గూడ పై వెలసిన శ్రీ భ్రమరాంబ ,మల్లిఖార్జున స్వామి వారిని జిల్లా ఇంచార్జీ మంత్రి డాక్టర్ జి వివేక వెంకటస్వామి దంపతులు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ దంపతులు శనివారం దర్శించుకున్నారు సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రి ,ఎంపీలకు ఆలయ ప్రాంగణంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ మంగళ వాయిద్యాలు,సన్నాయి మేళాల నడుమ ప్రత్యేక పూజల కోసం వారిని గర్భాలయలంలోకి ఆహ్వానించారు. మంత్రి ఎంపి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

**ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ**

పూజ కార్యక్రమాల అనంతరం మంత్రి వివేక ఎంపి వంశీ కృష్ణలతో పాటు వారి వెంట వచ్చిన పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జీ కటాశ్రీనివాస్ గౌడ్ దంపతులను ఈవో దేవానందం ,ఆలయ చైర్మన్ సుదాకర్ యాదవ్ శాలువలు పూలమాలలతో



ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

**అభివృద్ధిపై సమీక్ష**

ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,శశిదర్‌రెడ్డి, శివానందం, ప్రతాప్ రెడ్డి , మాజీ ఎంపిపిరవీందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్స్ ఆలయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ,ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్‌సి ఉప కులాల వర్గీకరణను వినియోగించుకోవాలి

### ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ఎస్‌సిఉపకులాల వర్గీకరణను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి సూచించారు.శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించినలో గోటు విలేజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సివర్గీకరణను ఎస్‌సిప కులాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న వర్గీకరణతో విద్యా రంగంలో ఉపకులాలు ముందు వరుసలో ఉండి ఉన్నతంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మ్మార్పిఎస్ జిల్లా సీనియర్‌నాయకుడు నోముల శ్రీనావస్,గాజుల భిక్షపతి,ఎర్ర భద్రయ్య,అంతడుపుల సురేష్,సిరిపంగా చంటి,కోయ్యల సత్యం,తూటిచెర్ల దుర్గయ్య,దఅంబాల రంజిత్,అంబాల రాజశేఖర్,అంబాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం సహించం

### బిఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి పంటలను పూర్తిగా కొనుగోలు చేసామని చెబుతుందని, ఒక గింజ కూడా ఎక్కువగా కొనమనే విధంగా వ్యవహరిస్తోందని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపిన రైతులను ఈ రోజు కష్టాల్లోకి నెట్టే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో 40లక్షల ఎకరాల్లో సాగు జరిగితే, 2014 తర్వాత అది 2 కోట్ల 30లక్షల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. పంజాబ్‌ను తలదన్నే స్థాయిలో పంటలు పండించి ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరొందిన తెలంగాణ రైతాంగం, ప్రస్తుతం కరెంట్, ఎరువులు, నీటి కొరతతో ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న, మిర్చి, చిరుధాన్యాలు సాగువుతున్నాయని, ముఖ్యంగా వరి పంటపై ఆధారపడే రైతులకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, బిఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రమేష్ రెడ్డి, పార్టీ కుటుంబ సభ్యులు వేములపల్లి బిక్షపతి, జగదీష్, బైకాని సాగర్, కోయిల లక్ష్మి, కోగిలా మహేష్, గొర్రె సమ్మయ్య, అబ్బాపూర ఉప సర్పంచ్ అన్న తిరుపతి, బైకని ఓదెలు, కోళ్ల వెంకన్న, ఈసం రామ్మూర్తి, విజయ రామ్ నాయక్, దూడబోయిన శ్రీనివాస్, కొడపాక మహేందర్, మాదం సాగర్, ఆకుతోట చంద్రమౌళి, బిఆర్‌ఎస్‌వి జిల్లా నాయకులు కొమరం సిద్ధు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు బోనస్.. అంటూ బోగస్ మాటలు

### బిఆర్‌ఎస్ నాయకుల ధర్నా



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎన్నికల సమయంలో రైతులు పండించిన ప్రతి గింజ మేమే కొంటామని సన్న,దొడ్డు వడ్లకు బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పి రైతులతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలు ఆడుతున్నదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో భూపాలపల్లి నియోజకవర్గ స్థాయి బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులు పండించిన ప్రతి గింజ మేమే కొంటామని సన్న,దొడ్డు వడ్లకు బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పి రైతులతో ఆటలు ఆడుతున్నది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. మరీ యూరియా ఇవ్వకుండా రైతులను రోడ్లపై పడిగాపులు కాసేలా చేసి, రైతులకు మేలు చేస్తామని యూరియా యాప్ తీసుకొచ్చి చదువురాని రైతు పట్ల పెద్ద శాపంగా మారిందన్నారు. ఈ సందర్భంగా రైతు పండించిన ధాన్యం ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, 24 గంటల కరెంట్ ఇవ్వాలని యూరియా యాప్ వద్దు నేరుగా రైతులకే ఇవ్వాలని ఒక్క ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు.టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు గండ్ర హరీష్ రెడ్డి, సెగ్గం సిద్దు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గడపలో ఆనందాల వెలుగు



**ప్రజాపక్షం/నెక్కొండ:**ఒక వైపు కొత్త ఇంటి గృహ ప్రవే శం..మరోవైపు చిన్నారుల జీవితంలో మధుర ఘట్టమైన నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక...ఈ రెండు ఆనంద క్షణాలు ముదిగొండ గ్రామంలో శుక్రవారం కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలకు సైతం పండగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. జక్కుల కవిత నరేష్ దంపతుల కుమార్తెలు భవ్యశ్రీ, దివ్యశ్రీల ఆశీర్వాద కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి చిన్నారులను ఆశీర్వదిస్తూ పిల్లల నవ్వు ఇంటికి వెలుగు, వారి విద్య కుటుంబానికి గౌరవం, వారి ఎదుగుదల సమాజానికి సంపద అని పేర్కొన్నారు. అనంతరం కుటుంబం నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించినఎమ్మెల్యేమాట్లాడుతూప్రతి కుటుం బం సురక్షిత గృహంలో సంతోషంగా జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కేవలం ఇటుకల, సిమెంట్‌తో నిర్మించిన గోడలు కాదని, ఎన్నో కుటుంబాల కలలకు రూపం ఇచ్చే ఆత్మ విశ్వాసపు నిలయాలని ఆయన అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటి గడపకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. శుభకార్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై చేతులెత్తేసిన రేవంత్ ప్రభుత్వం

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం / నర్సంపేట :** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, బోనస్ లేకుండా చేసి, పంటల కొనుగోళ్ల నుంచి కూడా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని బిఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.నర్సంపేటలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వరంగల్‌లో రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం బోనస్ లేదని, కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే మేరకే పంటలు కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతాంగాన్ని మోసం చేయడమేనన్నారు.ఎన్నికల ముందు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు కేంద్రం చెప్పిన మేరకే కొనుగోళ్లు చేస్తామని ప్రకటించడం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఈ నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ ఏడాది కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించిందని, భవిష్యత్తులో రైతులు పండించిన మిగతా ధాన్యం పరిస్థితి ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, తర్వాత వరికి మాత్రమే, అనంతరం సన్నాలకు మాత్రమే, ఇప్పుడు సన్నాల జాబితాను 33 రకాల నుంచి కేవలం 7 రకాలకే పరిమితం చేసిందని అన్నారు. తక్కువ దిగుబడి వచ్చే రకాలకు మాత్రమే బోనస్ పరిమితం చేయడం వల్ల రైతులకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త తక్కలపెల్లి రవీందర్ రావు, నాయకులు నామాల సత్యనారాయణ, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ములుగు డివిజన్ ఇంజనీర్‌గా సేవలందించిన నాగేశ్వరరావుకు బదిలీ



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు డివిజన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన పి. నాగేశ్వరరావు కార్పొరేట్ కార్యాలయం హనుమకొండకు బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ములుగు సర్కిల్ డిఇ గా ఉన్న కె రాజు అదనపు బాధ్యతలను స్వీకరించారు. పి నాగేశ్వరరావు ములుగు డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేసిన కాలంలో వినియోగదారులకు మెరుగైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేదుకు విశేషంగా కృషి చేశారు. విద్యుత్ సరఫరా వ్యవస్థ బలోపేతం చేయడం, వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడం, ఫిర్యాదులపై తక్షణ స్పందన చూపించడం, సేవల నాణ్యతను మెరుగుపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. తన విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుతమైన సేవలతో ప్రజల మన్ననలు పొందిన పి నాగేశ్వరరావు భవిష్యత్ సేవా ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని అధికారులు ఆకాక్షించారు. అదనపు బాధ్యతలు స్వీకరించిన కె రాజు నాయకత్వంలో ములుగు డివిజన్ పరిధిలో విద్యుత్ సేవలు మరింత మెరుగుపడి, ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొక్కజొన్న బకాయిల కోసం రైతుల ఎదురుచూపులు

**ప్రజాపక్షం/గూడూరు;**ఖరీఫ్ సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మార్కెడ్ ఫెడ్ ద్వారా విక్రయించిన మొక్కజొన్న పంటకు సంబంధించిన బకాయి చెల్లింపులు ఇంకా అందకపోవడంతో గూడూరు మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియక రైతులు బ్యాంకులు సహకార సంఘాల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గూడూరు మండల వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గూడూరు కొల్లాపురం కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 2203 మంది రైతులు తమ మొక్కజొన్న పంటను విక్రయించారు.ఈపంట కొనుగోళ్ల విలువ సుమారు రూ 25కోట్ల 87లక్షలు కాగా ఇప్పటివరకు 1428 మంది రైతులకు రూ 14 కోట్ల47 లక్షలు మేర చెల్లింపులు జరిగినట్లు సమాచారం. అయితే ఇంకా 775 మంది రైతులకు రూ 14కోట్ల 40 లక్షలకు పైగా బకాయిలు చెల్సించాల్సి ఉందని రైతులు చెబుతున్నారు.జిల్లా స్థాయి అధికారులు ఈ నెల ఖరు నాటికి పెండింగ్‌లో ఉన్న చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపినప్పటికి రైతులు మాత్రం త్వరితగతిన బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు పనులుచేపట్టేందుకుప్రభుత్వంసంబంధిత అధికారులు ప్రత్యేక చ ర్యలు తీసుకోని వెంటనే చెల్లింపులు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇప్పలపల్లి కేంద్రంలో అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం /నడికూడ :** నడికూడ మండలం ధర్మారం గ్రామపంచాయతీ( ఇప్పలపల్లి) అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ భాషిక ఎల్లాస్వామి యాదవ్ ఉచిత యూనిఫామ్ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేసి అక్షరాభ్యాస కార్యక్రమం చేశారు.అంగన్వాడి సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని,ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటలతో విద్య ఉంటుందని అంగన్వాడి సెంటర్లో పోషకాహారంతో పాటు ఉడికించిన గుడ్డు పిల్లలకి పెడుతున్నారని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ,ఇప్పలపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్,అంగన్వాడి టీచర్ అనిత,కారోబార్ రామన్న,ఆయమ్మ సువర్ణ,తల్లులు,కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా వరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. భారతదేశానికి చెందిన ప్రాచీన యోగ విద్య యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఐక్యరాజ్యసమితి 2014లో ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచంలోని అనేక దేశాలు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయి.యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానం. నిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి సౌష్టవం, మనసుకు ప్రశాంతత, ఆలోచనలకు స్పష్టత లభిస్తాయి. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆయన మాట్లాడారు.యోగాభ్యాసం వల్ల రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలను నియంత్రించుకోవచ్చు. శ్వాసకోశ పనితీరు మెరుగుపడి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయిస్తే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలుగుతారు.

## సేవే మన సనాతన హిందూ సేవా సమితి లక్ష్యం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మన సనాతన హిందూ సేవా సమితి నుండి 200వ సేవా కార్యక్రమం శనివారం నిర్వహించారు. సేవా సమితి స్థాపించి కేవలం 20 నెలల్లో 200 సేవా కార్యక్రమాలు చేయడం అంటే మామూలు విషయం కాదని, దాని వెనుక ఎంతో శ్రమ, ఎంతో శ్రద్ధ, ఎంతో సమయం పెడితే కాని సాధ్యం అయ్యిందని సభ్యులు తెలిపారు. ఈ 200వ సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ కోటిలింగాల గుడి సమీపంలోని మణికంఠ కాలనీలో గల అయ్యప్పగుడి గోశాల గోమాతలకు క్వింటాల్ దాన అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి, వ్యాధిగ్రస్తులకు, వృద్ధులకు, నిరుపేదలకు సరుకులు ఇవ్వడం, పేద పిల్లలకు పుస్తకాలు, దాతల సహాయంతో పెళ్లి చేసుకునే పేదించి ఆడపిల్లలకు స్టీల్ సామాన్లు అందించడం, ఆదాయం లేని చిన్న దేవాలయాలకు ఏదైనా అవసరం ఉంటే కొనివ్వడం, గోశాలలో గడ్డి, దాన అందించడం, సమాజం కోసం రకకరాల సేవా కార్యక్రమాలు చేస్తూ సనాతన హిందూ సేవా సమితి ముందుకు వెళ్తుందన్నారు. గ్రూప్ వ్యవస్థాపకులు తాళ్లపల్లి నగేష్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు ప్రతాపగిరి గణేష్, దిడ్డి మోహన్, ముప్పారపు ప్రభాకర్, ప్రతాపగిరి రమేష్, ఓదెల తిరుపతి, భద్రయ్య, పాల్గొన్నారు.

# పుట్ట మధు జోలికొస్తే సహించేదిలేదు

## కాళేశ్వరం ప్రెస్‌మీట్‌లో బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక

**ప్రజాపక్షం/కాళేశ్వరం;** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయం శిథిలావస్థకు చేరుకోలేనప్పటికి ఆలయం కూల్చివేతలకు పాల్పడటం సరికాదని మహాదేవపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు.జయశమకర్ భూపలపాపల్లి జిల్లలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల బిఆర్ఎస్ నాయకులు శ్రీపతి బాపు మాట్లాడుతూ... కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణంపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడిన వాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరించి వారి ఇస్టారీతిలో వ మాట్లాడటం సరి కాదన్నారు.ఆలయ పునర్నిర్మాణాన్ని మేము అడ్డుకోవడం లేదని కాని మీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని స్వయానా ముఖ్యమంత్రినే అంటున్నారని మాకు మరియు ప్రజలకు నమ్మకం కలగాలంటే జిల్లా కలెక్టర్ ఖాతాలో రూ.100 కోట్ల రూపాయలు మొదట జమ చేయాలంటూ పుట్ట మధు మాట్లాడిన మాటలను కాంగ్రెస్ నాయకులు తప్పుతోవ పట్టిస్తున్నారని అన్నారు.కనీసం మంత్రి స్వగ్రామమైన ధన్వాడ దగ్గర రోడ్డు నిర్మాణం చేపట్టని మంత్రి శ్రీధర్ బాబును ఎలా నమ్మేదని వారు ప్రశ్నించారు,మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి మాట్లాడుతూ...మహాదేవపూర్ వద్ద ఆలయ ఆర్చి నిర్మాణం కోసం నిధులు మంజూరై మూడు సంవత్సరాలైన పూర్తి చేయని చేతకాని మంత్రి శ్రీధర్ బాబుకు ఆలయ పునర్నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని ఆమె ప్రశ్నించారు.ఎంతో పవిత్రంగా భావించి పుణ్యస్నానాలు ఆచరించే రాబోయే సంవత్సరంలో 12 సంవత్సరాలకొకసారి వచ్చే గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని ఆ సమయంలోగా ఆలయ పునర్నిర్మాణం పూర్తి కాకపోయినట్లయితే పుష్కరాల మీద నమ్మకం పెట్టుకున్న చిరు దుకాణ వ్యాపారులు నష్టపోతారని అన్నారు.లక్షల రూపాయలతో ఆలయం వద్ద టెండర్లు పట్టిన చిరు వ్యాపారులు ఆలయ పునర్నిర్మాణం కారణంగా అమ్మకాలు లేక అస్తవ్యస్తంగా మారినట్లు ఆమె పేర్కొన్నారు.అలాగే ప్రజా నాయకుడైన పుట్ట మధూకర్‌ను విమర్శించే అధికారం కాంగ్రెస్ నాయకులకు లేదని ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మా నాయకుడు పుట్ట మధు జోలికొస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు అన్కారి ప్రకాశ్,ఆలయ మాజీ ధర్మకర్త అడుప సమ్మయ్య,కాళేశ్వరం మాజీ ఉప సర్పంచ్ ఆరుట్ల పవన్ కుమార్,వార్డు సభ్యులు నిట్టూరి మహేశ్,అడుప సంతోశ్,బడికెల మహేందర్,నిట్టూరి సాయి,చకినారం శశి,సుంకరి రంజిత్ ,జుబేర్ ,అస్లామ్,చిగురు సంతోశ్,మోతె సాయి,కాటారం శ్యామ్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగంతో సామాజిక సమస్యలు

## డిఎస్‌పిసూర్యనారాయణ

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మత్తు పదార్థాల వినియోగంతో సామాజిక సమస్యలు తలెత్తుతాయని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు.శనివారం పలిమెల మండలకేంద్రంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కార్యకలాపాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నివారణ లక్ష్యంగా విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని అన్నా రు.పోలీసు సిబ్బందితో గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటి తనిఖీలు చేపట్టి అనుమానితులు,నేర చరిత్ర కలిగిన వ్యక్తుల వివరాలు సేకరించామని అన్నారు.తనిఖీల్లో భాగంగా 5 లీటర్ల గుడుంబా,సీజ్ చేసి వాహన తనిఖీలో భాగంగా నంబర్‌ప్లేట్లు లేని 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.అనంతరం గుడుంబా వల్ల తలేత్తే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలతో ఆరోగ్య సమస్యలు,ఆర్థిక ఇబ్బందులు,నేరాల పెరుగుదల,సామాజిక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.ప్రజల సహకారంతో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,మహాదేవపూర్,పలిమెల,కాళేశ్వరం ఎస్సైలు సాంబమూర్తి,రమేష్,సాయి శశాంక్ ,తమాషా రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజా ప్రతినిధులు ముందుండాలి

## ఎంపిడిఓ కూచన ప్రకాశ్

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రజల అలవాట్లలో మార్పు తీసుకువచ్చి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలని మండల ఇన్‌చార్జి పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన 2వ, 3వ బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమంలో ఒక వినూత్నమైన, స్ఫూర్తిదాయకమైన సంఘటన చోటు చేసుకుంది. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పిలుపునిస్తూ శిక్షణకు హాజరైన పలువురు మహిళా వార్డు సభ్యులు తమ ఇళ్ల నుండి స్వయంగా స్టీల్ ప్లేట్లను తెచ్చుకొని మధ్యాహ్న భోజనం చేశారు. పర్యావరణ పరిరక్షణపై వారు చూపిన ఈ చొరవను ఎంపిడిఓ కూచన ప్రకాశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సదరు మహిళా ప్రజా ప్రతినిధులను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి, చిరు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కూచన ప్రకాశ్ మాట్లాడుతూ సమాజంలో మార్పు అనేది మన నుండే ప్రారంభం కావాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మహిళా వార్డు సభ్యులు ఇంటి నుండి ప్లేట్లు తెచ్చుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధిలో, ప్రజల అలవాట్లలో మార్పు తీసుకురావడంలో వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని కోరారు. వీరిని చూసి గ్రామాల్లోని ప్రజలంతా స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనర్స్ విజేందర్, నర్సయ్య, పద్మనాభ స్వామి, సిబ్బంది వరుణ్, పాషా, సంతోష్, సతీష్, తిరుమల్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు గిర్మాజిపేటకు చెందిన పోలేపాక రేణుక నరాల సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నందున చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా, వైద్యులు ఆమెకు పరీక్ష నిర్వహించి ఆమె చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయల అవసరం అవుతాయని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన ఆమె వైద్యం కోసం అంత మొత్తాన్ని వెచ్చించే స్తోమత లేకపోవడం వలన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమ లక్ష్మిని సంప్రదించగా, వారు ఇట్టి విషయాన్ని గత ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆర్థిక సహాయం కోసం సిఫారసు చేయగా ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం అవసరమయ్యే రూ.5లక్షల రూపాయలకు గాను ఎల్‌ఓసి జారీ చేయడం జరిగిందని, శనివారం అట్టి ఎల్‌ఓసిని పోలేపాక రేణుక కుటుంబ సభ్యులకు బస్వరాజు సారయ్యకు అదించడం జరిగింది. దానికి వారు సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేబస్వరాజు సారయ్యలకు రుణపడి ఉ టామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. టిపిసిసి సభ్యులు నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు బస్వరాజు శిరీష శ్రీమాన్, తత్తరి లక్ష్మణ్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంట్ల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలుగుద్దు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు గిరిగిరి పుష్పక్క, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బయ్య సాంబమూర్తి, కట్కూరి అన్వేష్, 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సన్నీ, పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి

## ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా

**ప్రజాపక్షం / నర్సంపేట :** పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని, రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో ఒకేసారి జమ చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సుమారు 20 నిమిషాల పాటు సాగిన ధర్నాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాయకులు, రైతులు నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభకు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మామిడాల బిక్షపతి మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదలను సాకుగా చూపుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువుల ధరలను భారీగా పెంచిందని విమర్శించారు. యూరియా బస్తా ధరను రూ.500 నుంచి రూ.1,000 వరకు పెంచడం రైతులపై అదనపు భారం మోపిందన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. రైతుబంధు నిధులను రైతులందరికీ ఒకేసారి జమ చేయకుండా దశలవారీగా విడుదల చేయడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల భూముల మొత్తం విస్తీర్ణానికి సంబంధించిన రైతుబంధు నిధులను ఒకేసారి జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జక్కుల తిరుపతి, ఉపాధ్యక్షులు బొమ్మెడ సాంబయ్య, భోగి సారంగపాణి, సహాయ కార్యదర్శి గట్టి కృష్ణ, ఐఎఫ్‌టియూ జిల్లా నాయకులు,పలువురు రైతు కూలీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మోసాలకు గురికావద్దు

## ఎంపిడిఓ డాక్టర్ యాసం లావణ్య హెచ్చరిక

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతోందని నెక్కొండ ఎంపిడిఓ డాక్టర్ యాసం లావణ్య తెలిపారు. గ్రామాల వారీగా అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేదా ఇతర వ్యక్తుల ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా వసూలు చేసిన వెంటనే మండల పరిపాలన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హ కుటుంబానికి గృహం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటు, మోసగాళ్ల మాటలు నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు చెల్లించవద్దని హెచ్చరించారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ తెలిపారు.


# గిరిజనులపై దాడులు ఖండనీయం

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం / నర్సంపేట :** ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో ఆయన పలు ఆరోపణలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చుట్టుపక్కల గ్రామాల కాంగ్రెస్ నాయకులను సమీకరించి ఏజెన్సీ ప్రాంతాల్లో అరాచక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని, గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు సరికావన్నారు. ఎమ్మెల్యే పర్యటనలు పోలీసుల భద్రత లేకుండా సాగడం లేదని, పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు గిరిజనులపై దాడులకు పాల్పడడం ఆందోళనకరమని విమర్శించారు. పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా శాంతియుతంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో రౌడీ సంస్కృతి, అరాచక రాజకీయాలకు ప్రోత్సాహం లభిస్తోందని ఆరోపించారు. గిరిజనులు, సామాన్య ప్రజలకు భద్రత కరువైందని, వారిని భయపెట్టి తమ ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. గిరిజనులపై దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్న పెద్ది సుదర్శన్ రెడ్డి, ఏజెన్సీ ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

## నిరంజన్ కుటుంబానికి రూ. 5లక్షల చెక్కు అందజేత



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. హనుమకొండలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే బాలుడిని పరామర్శించి బాలుడి కుటుంబ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మాట్లాడుతూ.. బాలుడు కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. నిరంజన్ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.హనుమకొండ హనుమాన్ నగర్ కు చెందిన పానగంటి నిరంజన్ అరుదైన జన్యు పరమైన వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు హనుమకొండకు విచ్చేసి కుటుంబాన్ని పరామర్శించారు. పవన్ కళ్యాణ్ రూ. లక్ష ఆర్థిక సహాయం కూడా అందించారు. కాగా పవన్ కళ్యాణ్‌ను స్ఫూర్తిగా తీసుకున్న సినీ నిర్మాత బండ్ల గణేష్ శనివారం హనుమాన్ నగర్ లోని నిరంజన్ ను పరామర్శించి ఆయన తల్లి దండ్రులను కలిసి రూ. 5 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## బిసి కళాశాల బాలుర వసతి గృహంలో దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/మరిపెడ :** మహాబుబాబాద్ జి ల్లా మరిపెడ మండల పరిధిలో కళాశాల విద్యానభ్యాసిస్తూన్న బిసి,ఎస్సి,ఎస్టి,ఓసి వి ద్యార్థులు వసతి కోసం దరఖాస్తూ చేసుకో వాలనీ మరిపెడ లోని బీసీ కళాశాల బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి ఎస్ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో ప్రవేశానికి ఒకేషనల్, ఐటిఐ,ఇంటర్,డిగ్రీ చదువుతున్న వి ద్యార్థులు దరఖాస్తూ చేసుకోవాలనీ ఆమే కోరారు.80 సీట్లు ఖాళీలు ఉన్నాయని, అసక్తి కలిగిన అర్హులైన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 9948322446, 6305208131 నెంబర్ లలో సంప్రదించాలని ఆమే కోరారు

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మరో పేద కుటుంబానికి సోంతింటి కల నెరవేరింది సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండలం కేంద్రంలోని గొల్లగూడెం చెందిన దయ్యాల భాగ్య పూతన ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు సోంతింటి కలను సాకారం చేస్తూ ప్రతి ఆడబిడ్డ కళ్లల్లో ఆనందం నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండదండగా నిలవాలని ఆమే పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరించేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సర్వేపై ప్రజలు అవగాహన ఉండాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** సమగ్ర సర్వే లోపై ప్రజలు అవగాహన కలిగి ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకమని సర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే సర్వే లో ప్రజలు పాల్గొనాలని,తమవద్దకు వచ్చే అధికారులకు సహకరించి తమ ఓటు హక్కు ను కాపాడుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో తమ పేర్లు పరిశీలించి తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని సర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే ఇంటింటి సర్వేలో పా ల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు.ప్రజాస్వామ్య బలోపేతానికి తమ బంధువులు,స్నేహితులకు సర్ పై అవగాహన కల్పించి సర్వేలో పాల్గొనేలా ప్రతి ఒక్కరూ బాద్యతగా ఉండాలని కోరారు.

## నిర్లక్ష్యంపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు జర్నలిస్ట్ ఫిర్యాదు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ అట్రాసిటీ కేసులో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై జర్నలిస్ట్ కంకణాల సంతోష్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ దర్యాప్తులో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసు అధికారులపై, అలాగే నిందితుడు తుమ్మ శ్రీధర్ రెడ్డిపై తక్షణమే అరెస్ట్ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఫిర్యాదు చేశారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్ లో చైర్మన్ ను కలిసి వినతి పత్రం అందచేశారు.ఆగస్టు 12, 2025 రాత్రి 11 గంటల సమయంలో సీను ఫ్రెండ్స్ అనే వాట్సాప్ గ్రూపులో తుమ్మ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి తనను ఉద్దేశించి అత్యంత అసభ్యకరంగా దూషించాడని సంతోష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు సుబేదారి పోలీసులు 15 082025న నిందితుడిపై ఎఫ్ఐఆర్ నెం. 471/2025 (సెక్షన్లు: 352 బీఎన్ఎస్, 67 ఐటీ యాక్ట్, 3(1)(ఆర్) కింద కేసు నమోదు చేశారు.కేసు నమోదై 10 నెలలు గడుస్తున్నా సుబేదారి పోలీసులు నిందితుడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దర్యాప్తును పూర్తిగా గాలికొదిలేశారని సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల ఉదాసీనత వల్ల నిందితుడు స్వేచ్ఛగా తిరుగుతూ తనను మరింత మానసిక క్షోభకు గురిచేస్తున్నాడని ఆరోపించారు.ఈ వ్యవహారంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ నేరుగా జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, నిందితుడు శ్రీధర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి తనకు న్యాయం జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కోరారు.

## విబిజి రాంజి చట్టం కూలీలకు అన్యాయం

### బికెఎంయు హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే లక్ష్మణ్

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గ్రామీణ ప్రాంత కూలీల పట్ల వివక్ష చూపిస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడుకర్రే.లక్ష్మణ్ తెలిపారు.హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామం ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్నిశనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం( భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్) హనుమ కొండ జిల్లా అధ్యక్షుడలక్ష్మణ్ కార్మిక సంఘం జిల్లా నాయకత్వ బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎక్కువమందిదళితులుసామాజికంగా వెనకబడ్డ తరగతుల వారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఈ పథకాన్ని కావాలనే కేంద్ర లో ఉన్న బిజెపిప్రభుత్వం క్రమంగా నీరుగారిస్తుందని అన్నారు.పనిచేసే చోట కనీస సౌకర్యాలు అయిన మంచినీళ్లు, నీడ వంటి సౌకర్యాలు మచ్చుకు కూడా లేవని, అధికార యంత్రాంగంతీవ్రమైననిర్లక్ష్యంగావ్యవహరిస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకైనా కనీస కూలి గిట్టడం లేదని, చేసిన పనికి సకాలంలో కూలీడబ్బులుఅందడం లేదని ఈ సందర్భంగా కూలీలు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే ఈ సమస్యల్ని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుఈసందర్భంగా కర్రె లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కొత్తగా అమలయ్యే వీబీజీ రాంజీ చట్టం కూలీలకు మరింత అన్యా యం చేయనున్నదని అందుకే పాత చట్టాన్ని యధావిధిగా అమలు అయ్యే విధంగా కూలీలంతా ఐక్యంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి, గిన్నారపురాజుతదితరులతోపాటు గ్రామంలోని పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/పరకాల :** ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పై అసభ్య పదజాలంతో దూషించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దిష్టిబొమ్మను భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండి ఎమ్మెల్సీ పై ఇలాంటి అసత్యాలు బూతులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పై రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకొని ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పరకాల నియోజకవర్గం లో పట్టణంలోని మహిళలకు పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా స్వయం ఉపాధి కల్పించే ఆలోచనలో ఉచితకుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆయన చేసిన నేరమా అని ప్రశ్నించారు. 2022 నుండి మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరిగిందన్నారు. వేలాది మంది మహిళలకు పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా శిక్షణ ఇప్పించడంతోపాటు వారికి కుట్టుమిషన్ అందించిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. స్తోమత ఉంటే ఓపిక ఉంటే ఇలాంటి సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించి మాట్లాడాలని ఆయన సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుబాసి వెంకటస్వామి బొచ్చు శ్యామల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలపై వెంటనే స్పందన

### బజార్ అభివృద్ధితో సర్పంచ్ సుమలత ప్రత్యేకత

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని పసర గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న ఏడుకొండల బజార్ ప్రాంతానికి సర్పంచ్ బూక్య సుమలత ఆధ్వర్యంలో పునర్జీవం లభించింది రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బజార్ ప్రాంతంలో మొరం వేయించి శుభ్రపరిచే పనులు చేపట్టారు సర్పంచ్ భూక్య సుమలత వార్డు సభ్యుల సమన్వయంతో నిర్వహించిన ఈ పనులు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి ఎన్నో సంవత్సరాలుగా రహదారి సౌకర్యాలు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి గతంలో ఈ సమస్య పరిష్కారానికి పెద్దగా చర్యలు తీసుకోలేదని గ్రామస్తులుపేర్కొంటున్నారు ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్ సుమలత బజార్ ప్రాంతంలో మొరం వేయించి రాకపోకలకు అనుకూలంగా మార్చారని స్థానికులు కొనియాడారు వర్షాకాలంలో బురద నీటి నిల్వల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్ సుమలత చొరవ చూపుతున్నారని ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు ప్రస్తుతం ఏడుకొండల బజార్ ప్రాంతం పరిశుభ్రంగా సౌకర్యవంతంగా మారడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



**ప్రజాపక్షం/గూడూరు :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటంబాల సోంతింటి కలను సాకారం చేస్తోందని గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు.శనివారం గూడూరులో అబ్దిదారు రాలు వాంకుడోత్ కౌసల్యకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభంచారు.ఈసందర్భంగా సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవ ప్రదమైన నివాసం కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేక చొరవతో గూడూరు మండలంలో అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు.పేదల ప్రజలు సోంత ఇంటిలో అనందంగా జీవించాలన్న ప్రభుత్వ సంకల్పం ఫలితంగా వేలాది కుటుంబాలు అబ్ది పోందున్నారని పెర్కోన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమే అన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి గూడూరు మండల కాంగ్రెస్ నాయకలు బీరం శ్రీపాల్‌రెడ్డి ఎండి రసూల్ వార్డు సభ్యులు వాంకుడోత్ శ్రీను ధారవత్ కిషన్ నాయకలు శ్రీనువాస్ బద్రు రంజీత్ తదితరులు పాల్గోన్నారు.

## బాయిల్డ్ రైస్‌మిల్లింగ్ ప్రక్రియ సమన్వయంతో పూర్తి చేయాలి

### ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సహకరించాలి
### మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి
### అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి

**ప్రజాపక్షం/ములుగు :** బాయిల్డ్ రైస్ మిల్లింగ్ ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తన ఛాంబర్‌లో బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లింగ్ ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మిల్లింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం, మిల్లర్లు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం మెరుగ్గా ఉంటే ప్రక్రియ మరింత వేగవంతంగా పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజల్ హుస్సేన్, డిఎం కృష్ణవేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షర అభ్యాసం



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని ప్రీప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు సామూహిక అక్షర అభ్యాసా కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి శనివారం మండలవిద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలాభాయి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందని అందు వలన స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి సహకారంతో వేలేరు మండలకేంద్రంలో ప్రీప్రైమరీ పాఠశాలను మంజూరు చేయగా శనివారం ప్రీప్రైమరీ పాఠశాలను ప్రారంబించి పాఠశాల విద్యార్థులకు సామూహిక అక్షర అభ్యాసం చేయిండం జరిగిందని అన్నారు.పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలాభాయి,జడ్‌పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, గ్రామకార్యదర్శి విజయ,పిఆర్‌టియు మండలఅధ్యక్షుడు శ్రీనివాస్,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్..
## ఎద్దు, ఆవు మృతి

**ప్రజాపక్షం/భూపాలపలి :** విద్యుత్ షాక్ తో మూగజీవాలు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గొర్లవేడు గ్రామంలో దోమల రవికి చెందిన సుమారు లక్ష రూపాయల విలువ చేసే ఎద్దు,నూకల ఓదేలుకు చెందిన లక్ష రూపాయల విలువగల ఆవు ఉదయం రోజువారీగా మేతకు వెళ్లిన పశువులు అకస్మాత్తుగా కరెంటు తీగలు తెగిపడడం వల్ల విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.నిరుపేద కుటుంబానికి చెందిన వారిరువురికి విద్యుత్ అధికారులు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు బండి శ్రీనివాస్,కొనువుల సదయ్య,బంగారి శంకర్ తదితరులు కోరారు

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**ప్రజాపక్షం/తాడ్వాయి :** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మేడారంలోని జంపన్నవాగు బిడ్జి వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ కమలాకర్ తెలిపిన వివరాలు ప్రకారం 30 నుండి 35 సంవత్సరాల వయసు గల యువకుడు అనుమానాస్పద స్థితిలో జంపన్న బ్రిడ్జి కింద మృతి చెందినట్లు ఉన్నట్లు తెలిపారు. మృతుడికి కుడి చేతికి దండ భాగంలో నలుపు రంగుతో కూడిన రాగి తాయెత్తు, రాతెండి బ్రేస్‌లెట్, మెడకు రుద్రాక్షతో కూడిన రాతెండి కడియం, కుడి కాలుకి రాతెండి కడియం, రాగి కడియం ధరించి ఉన్నాడని, పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వివరాల్లో తెలిస్తే 8712670131, 8712670132 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

## గ్రామీణ మహిళా సంఘాల బలోపేతానికి మౌలిక వసతుల కల్పన

### విఒ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి

**ప్రజాపక్షం/దామెర :** గ్రామీణ మహిళా సంఘాల సాధికారత, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల విస్తరణకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి తెలిపారు.శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంకోగిల్వాయి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) సెర్ప్ కన్వర్జెన్స్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ) భవనం నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని, వాటి కార్యకలాపాల నిర్వహణకు శాశ్వత భవనాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఈ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అదే ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, నాటిన మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని గ్రామస్థులకు సూచించారు.తదుపరి కోగిల్వాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులతో మమేకమై వారి విద్యా పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు, వంటశాల నిర్వహణను తనిఖీ చేశారు. బాలల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని పేర్కొంటూ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీను, ఎంపీడీవో కల్పన , తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి , ఏపీఓ అశోక్, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద బందోబ్తసు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నీట్ పరీక్ష జరిగే పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా 15 కేంద్రాల్లో రేపు నిర్వహించబడే నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై వరంల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయము నుండి శనివారం సంబందిత పోలీస్ అధికారుల వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో పోలీసులు పతిష్టమైన బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష కేంద్రంలోనికి వచ్చే ప్రతి విద్యార్థిని ముమ్మరంగా తనిఖీలు చేయడంతో పాటు, వారితో పాటు ఎలాక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని, పరీక్ష కేంద్రం వద్ద కేంద్ర బలగాలకు చెందిన సి.ఆర్.పి.ఎఫ్ పోలీసులు సైతం విధులు నిర్వహిస్తారని కావున స్థానిక పోలీసులు సమన్వయంతో కలిసి పనిచేయాల్సి వుంటుందని. పరీక్షకు సంబంధించిన పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పాటు పరీక్ష అనంతరం పరీక్ష పత్రాలను సేఫ్ హౌస్‌లకు తరలించే సమయంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుండాలని . అలాగే పరీక్ష జరిగే సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు, పరీక్ష జరిగే ప్రాంతంలో జిరాక్స్ సెంట ర్లు మూసివేయించాలని. అదే విధంగా నీట్ పరీక్షకు సంబంధించి ఎలాంటి పూకార్లు ప్రచారం కాకుం డా జాగ్రత్త పడటంతో పాటు, ఇందుకు సంబంధించి సో షల్ మీడియాలో కథనాలపై స్టేషన్ అధికారులు ప్ర త్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ అధికారులను అదేశించారు.

## విత్తనాల డీలర్లకు శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/నడికూడ :** రైతులుపత్తి,మిర్చి,వరి,మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఏవో జై సింగ్ తెలిపారు వారు మాట్లాడుతూ ముఖ్యంగా 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ. 901 గా ప్రభుత్వం నిర్ణయించారని విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులు బిల్ తప్పని సరిగా తీసుకోవాలని అదికృత లైసెన్స్ కలిగిన డీలర్ డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలిపంటకాలం పూర్తయ్యేంతవరకు బిల్లును భద్రంగా ఉంచుకోవాలని బిల్లులో కంపెనీ పేరు,విత్తన రకం,బ్యాచ్ నెంబర్,ధర,డీలర్ సంతకము ఉండేటట్లు చూసుకోవాలని విత్తనాల ప్యాకెట్ పై తయారీ తేదీ, గడువు తేదీ జీఈఏసీ నంబర్ ఉందో లేదో చెక్ చేసుకోవాలని హెచ్‌టీకాటన్ (బీజీ111) పత్తిని ప్రభుత్వ అనుమతి లేదు ఇది నిషేధితమైనది.విత్తనాలను లూస్ గా కొనకూడదు సీల్ ప్యాకెట్లలో మాత్రమే కొనుగోలు చేయవలెను. ముఖ్యంగా రైతులు 70 నుంచి 80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తుకోవాలని నడికూడ మండలంలోని రైతులకు యూరియా మొత్తము10,286 బస్తాలను సొసైటీలు,ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు,ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులందరూ యూరియా యాప్‌ను వినియోగించుకుని అవసరమైన యూరియాను సకాలంలో పొందాలని రైతులకు ఏవైనా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ ,డీలర్లు,వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, భాస్కర్,గోపినాథ్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సామాజిక గౌరవం పొందాలి

### ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యులు డాక్టర్ అనితారెడ్డి హనుమ కొండ నగరంలోని కన్నతల్లి వృద్ధ ఆశ్రమంను శనివారం సందర్శించి వారి వివరాలు,వారి సమస్యలు అడిగి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఆత్మీయస్పర్శఅందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం – 2007ఎన్నోఅవకాశాలను కల్పించిందని, చట్టాన్ని, ట్రిబ్యునల్ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు, ట్రిబ్యునల్ తరపున వయోవృద్ధులకు చేయవలసిన వన్ని చేస్తామని అన్నారు , స్వచ్ఛంద సంస్థలు నిరాదరణకు గురైన వృద్ధులకు ఆశ్రమం ఇచ్చి సేవ చేస్తున్నందుకు సంతోషంగా ఉన్నా చివరిదశలో కుటు ంబసభ్యులదగ్గరలేకపోవటం బాధగాఉందనిఅన్నారు. వృద్ధాప్యం ఎవరికి శాపంగా మారకూడదని,ప్రతిఒక్కరూ తోచిన మేర సహాయ సహకారాలు అందించాలని అన్నారు,పిల్లలుతలిదండ్రులను ఇబ్బంది పెడితే ట్రి బ్యునల్ కి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు, సంస్థలు నడిపేవారు చట్టపరమైన నిబంధనలు పాటించాలని లైసె న్స్ కలిగి ఉండాలని అన్నారు, వృద్ధులను జాగ్రత్తగా, ప్రేమ గా చూసుకుంటున్న నిర్వాహకులు రాజన్ బాబు ఇతర సిబ్బందిని ఆమెఅభినందించారు, సంస్థ తరపున అనితా రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ కొండమీది రాజన్ బాబు, రాఘవ, వృ ద్ధులు పాల్గొన్నారు.

## అలకతో రైతుల్లో ఆందోళన



**ప్రజాపక్షం/నడికూడ :** ఖరీఫ్ సాగుపై నీలినీడలు రైతులకు అండగా నిలవాలని తెలంగాణలో ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు తెలిపారు.వారు మాట్లాడుతూ ఖరీఫ్ సాగు ఆలస్యం కావడంతో రైతులు పెట్టుబడులు పెట్టి కూడా విత్తనాలు వేయలేని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని,అవసరమైతే ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## నేడు 2కే రన్

**ప్రజాపక్షం/జనగామ టౌన్ / జనగామ :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు గాను ఈ నెల 21న ఉదయం 6 గంటలకు నెహ్రూ పార్క్ నుండి కలెక్టరేట్ వరకు 2కే రన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎన్నికల సూపరిండెంట్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ :** జూన్ 21న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను జిల్లాలో మొత్తం రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో 396 మంది, పెంబర్తిలోని పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో 192 మందితో కలిసి మొత్తం 588 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా పరీక్ష రాయాలన్నారు.

## విద్యను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ :** ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి మద్యతరగతి అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ధర్మకంచ హై స్కూల్‌లో సీపీఎం బృందం పర్యటించి హైస్కూల్లో సీపీఎం బృందం పర్యటించి హైస్కూల్‌లో ఉన్నటువంటి సమస్యలను ఉపాధ్యాయులను, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటి సభ్యులు గోపి, అజారుద్దీన్, ఉపేందర్, నాయకులు శ్రవణ్, దేవదానం, వెంకటమల్లయ్య, కనకచారి, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుని కుటుంబానికి బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ చేయూత

**ప్రజాపక్షం/కొడకండ్ల:** గుండెపోటుతో అకాల మరణం చెందిన చేనేత కార్మికుడు కూరపాటి శంకర్ కుటుంబానికి బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ ఆర్థిక సహాయం అందించింది. కేవలం చేనేత వృత్తిపైనే ఆధారపడి కడు పేదరికంలో ఉన్న శంకర్ మరణంతో ఆయన భార్య, కూతుళ్ల దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ విషయాన్ని గ్రామస్థులు పొన్నం వెంకటేష్ సొసైటీ దృష్టికి తీసుకురాగా, ఇంచార్జి చిలుసాని రవి ఆధ్వర్యంలో సభ్యులు వెంటనే స్పందించారు. వాట్సప్ గ్రూపు ద్వారా సేకరించిన విరాళాలలో రూ.21వేలు ఆ కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు.నిరుపేదలను ఆదుకోవడం మా బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సురేష్, మాజీ అద్యక్షులు ప్రసన్న కుమార్, సురేష్,

## పాఠశాలలో యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు లోక నాథం మాట్లాడుతూ ప్రతి ఒకరు రోజు యోగ సాధనం చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దీర్ఘాయుషు పొంవచ్చునన్నారు. విద్యార్థులకు ఏకగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుతుందన్నారు. తద్వారా పాఠం వినడం గుర్తుంచుకోవడం సులభం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు న రేష్ ప్రవళిక విద్యార్థులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాన్ని ప్రారంభించిన సర్పంచ్

### కోటంల వెంకటేష్

**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూర మండలం కాసాల గ్రామంలో జక్కపల్లి ఊర్మిళ వీరేశం దంపతులు ఏర్పాటు చేసిన నూతన మల్లికార్జున కిరాణా దుకాణాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మల్లికార్జున కిరాణా దుకాణం ఇంతితై నటుడింతై అన్నట్లు దినాదివృద్ధి చెందాలన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన సరుకులు అందుబాటులో ఉంచుతూ వాటిని సరసమైన ధరలకు విక్రయించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున కిరాణ దుకాణం యజమాని జక్కపల్లి ఉర్మిళ వీరే శం వార్డు సభ్యులు కృష్ణాగౌడ్, అందోలు , మల్లేశం, బడం పేట ,వీరేశం, అందోలు, కళ్యాణ్ కుమారు సద్గుణ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు నిండు ప్రాణం బలి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన వ్యక్తి నిండు ప్రాణాన్ని కోల్పోయిన సంఘటన కొండాపూర్ మండలంలో చోటుచేసుకుంది. కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం ప్రకాష్ సాకిత్ వయస్సు 27 తండ్రి శ్యామ్ లాల్ సాకిత్ మధ్యప్రదేశ్ వాస్తవ్యులు పటాన్చెరు మండలం లక్డారం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. వృతి డ్రైవర్ శనివారం ఉదయం 3.30 సమయంలో మహితాఫ్ ఖాన్ గూడ నుండి సంగారెడ్డి వైపు టిప్పర్ నెం టీజీ 07వి2464 గల వాహనాన్ని నడుపుతూ వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని గోదాం వద్ద ఆగి ఉన్న లారీ నెం. ఏపి 16టీబి 9918 ని వెనక నుండి ఢీ కొట్టడంతో అతనికి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై సోమేశ్వరి సిఐ సుమన్ కుమారు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించి మృతుడి మామ దాదులాల్ సాకెత్ ఇచ్చిన పిర్యాదు మేరకు నమోదు చేసినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

### లోక్ అదాలత్ అవార్డు తుది నిర్ణయంగా ఉంటుంది

## అప్పీల్‌కు అవకాశం ఉండదు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సంగారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాదికార సంస్థ ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు 20 జూన్ శనివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ ఆదాలత నిర్వహించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ కు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ ఆదాలత్ ఉద్దేశాలు ప్రజలకు సులభమైన వేగవంతమైన న్యాయం అందించడం, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడం, పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగా వివాధ పరిష్కారం చేయించడం, ఖర్చు సమయాన్ని ఆదా చేయడం అని తెలిపారు. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి ఎలాంటి కోర్టు పీజు ఉండదు. పెండింగ్ కేసుల పరిష్కారమైతే చెల్లించిన కోర్డు పీజు తిరిగి చెల్లించబడుతుందని వివరించారు.లోక్ ఆదాలత్ ఆవార్డు సివిల్ కోర్టు డిక్రీగా పరగణించబడుతుంది. లోక్ ఆదాలత్ ఆవార్డు తుది నిర్ణయంగా ఉంటుంది . అప్పీల్ అవకాశం ఉండదు అని తెలిపారు. రాజీ చేయదగ్గ పోలీసు కేసులు , భ్యార్యాభర్తల చిన్న చిన్న వివాదాలు ఎక్సైజ్ కేసులు బ్యాంక్ కేసులు, తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులో ఇరువర్గాల లోక్ ఆదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చునని వివరించారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జి. భవానిచంద్ర జిల్లా ప్రధాన న్యాయ మూర్తి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ జిల్లా న్యాయ మూర్తులు సతీష్‌కుమార్, శ్రీలేఖ, బి. సౌజన్య, డివిఆర తేజు, సల్మా ఫాతిమా, బిదీప్తి , కె దనలక్ష్మి , టీ ,దుర్గారాణి అమిన్ జాజీయాన్, బి. సంజీవ రెడ్డి బార్ అసోసియేషన్ అద్యక్షులు ,జి.ప్రభుదాన్యం, గవర్నమెంట్ ప్లీడరు సత్యనారాయణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంగారెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కోర్టు సిబ్బంది అడ్వకేట్లు ,పోలీసులు బ్యాంకు అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసింది

### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్:** రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని, అయితే అవగాహన లేని ప్రతిపక్ష పార్టీల నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో రూ 23 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డి, కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ తో శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యాసంగి సీజన్‌లో ధాన్యం దిగుబడి అధికంగా రావడంతో సేకరణ ప్రక్రియలో ఆలస్యం జరిగినప్పటికీ రైతులు పండించిన ప్రతి గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ప్రత్యేక దృష్టి సారించగా, మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్య సహాయం, రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతుండగా, గజ్వేల్ మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులను పూర్తి పనులకు ప్రాధాన్యత ఇస్తూ సీసీ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, కౌన్సిలర్లు, నేతలు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, ఊడేం శ్రీనివాస్ రెడ్డి, సింగితం అశోక్ గౌడ్, సయ్యద్ మతిన్, జోగిని లక్ష్మణ్, మహిపాల్ రెడ్డి, మహంకాళి చందయ్య, భాగమొల్ల చంద్రం, బడే సత్యనారాయణ, ర్యాంక నర్సింలు, ముత్యాలు, బడే రవి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా యాప్ వెంటనే రద్దు చేయాలి



**ప్రజాపక్షం / గజ్వేల్:** యూరియా కోసం తెచ్చిన యాప్‌ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రైతులను అరిగోస పెడుతున్నట్లు విమర్శించారు. రైతుకు వెన్నెముకగా కెసిఆర్ నిలబడితే వారి నడ్డి సీఎం రేవంత్ రెడ్డి విరుస్తున్నట్లు ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగుకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉంచగా, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను రాజును చేయడానికి కేసీఆర్ కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడంతో పాటు 65 వేల చెరువులు, కుంటల మరమ్మత్తులు, 1200 చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో రైతాంగ సమస్యలు పరిష్కరిస్తూ ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువులను, రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తూ రైతులు పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు వేసిన ఘనత దక్కించుకున్నట్లు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అనుబంధ సంస్థలను బలోపేతం చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆయన మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అబద్దాల పునాదులపై ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్ళుగా తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట రాష్ట్రాన్ని కాంగ్రెస్ అప్పులపాలు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మ బాయి నర్సింగ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు, నేతలు శ్రీధర్, ఆకుల దేవేందర్, కనకయ్య, గుంటుకు రాజు, రఘుపతి రెడ్డి, ఉమర్, లతీఫ్, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ మరమ్మతుల కారణంగా 21, 22 తేదీలలో నీటి సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** పైప్‌లైన్ లీకేజ్ మరమ్మతుల కారణంగా జూన్ 21 ,22 తేదీలలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ విజయలక్ష్మి ప్రజలకు తెలియజేయుచున్నారు. మిషన్ భగీరథ పరిధిలోని బూసారెడ్డి పల్లి పిల్టర్ బెడ్ నుంచి బుదేరా వరకు ఉన్న 1200 మి.మీ ప్రదాన పైప్‌లైన్ లో లీకేజీ ఏర్పడిన కారణంగా అత్యవసర మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. మరమ్మతుల పనుల నేపథ్యంలో జూన్ 21 (ఆదివారం ) జూన్ 22(సోమవారం) తేదీలలో క్రింద మున్సిపాలిటీలు ,మండలాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలివేయబడుతుందని మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

**నీటి సరపరా నిలిచేపోయే ప్రాంతాలు**

మునిపల్లి ,కోహిర్,, ఝరాసంగం, జహీరాబాద్, మొగుడంపల్లి ,సంగారెడ్డి, కంది,సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ ,అమీన్‌పూర్, ఇంద్రేశం, పటాన్‌చెరు , మున్సిపాలిటీలు, మండలాలకు నీటి సరపరా నిలిచి పోతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆమె కోరారు.

## సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాద్రీ వృథ్వీరాజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో నియోజకవర్గ స్థాయిలో సైకిళ్ల పంఫిణి కార్యక్రమంలో మాద్రివృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాద్రీ వృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యతుకు బాటలు వేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజవర్గ చరిత్రలోనే తొలిసారిగా 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ ,మొదటి ,ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన 438 మంది విద్యార్థులకు రూ. 36 లక్షల తన సొంత నిధులతో సైకిళ్లు పంఫిణి చేసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విద్యార్థుల పట్ల తనకున్న అభిమానం బాద్యతను మరోసారి చాటిచెప్పారు. పటాన్‌చెరు మైత్రి మైదానంలో నిర్వహించిన ఈ ప్రోత్సహక కార్యక్రమంలో మాద్రి వృథ్వీరాజ్ పాల్గొని ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి వారి లక్ష్య సాదనకు ఉపయోగపడేలా ఎమ్మెల్యే చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందనీయమన్నారు. విద్యార్థులకు కేవలం ప్రోత్సాహక బహుమతులు మాత్రమే కాకుండా ప్రతి సంవత్సరం మానసిక వికాస శిక్షణ పరీక్షా సామాగ్రి నగదు ప్రోత్సవాహకాలు, అందిస్తూ విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయమే పటాన్చెరు భవిష్యతు అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## పశువులను కబేళాలకు తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ పశువుల సంత నుండి పశువులను కబేళాలకు తరలిస్తున్న వాహనాన్ని ఆదుపులోకి తీసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ కృష్ణా,మూర్తి తెలిపారు. శనివారం సంత నుండి పశువులను కొనుగోలు చేసి శివంపేటకు చెందిన ఉమర్, శంకర్‌లు అశోక్ లేలాండ్‌పై ఆవులను తరలిస్తున్న సమాచారం మేరకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆ వాహనాన్ని వెంబడించి తుర్కపల్లి పోలీసులకు అప్పగించారు. వారు వారి పరిధికి రాకపోవడంతో జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు పశువులను తరలిస్తున్న వాహనాన్ని అప్పగించగా, ఆ ఇద్దరిపై జంతు క్రూరత్వ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామ దేవతల ఆశీస్సుల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా,ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని వంగ రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నాభిశీల బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవానికి వంగ రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, 10వేల రూపాయల విరాళంను ఆలయ అభివృద్ధికి అందజేశారు.

## మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పి జిహెచ్ఎస్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మండల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం పలు కార్యాలయాల్లో శనివారం ప్రత్యేక అధికారి పద్మ, జిల్లా సహకార అధికారి డిసిఓ సందర్శించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పలు రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగుది జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వారి వెంట ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నగదు



## ప్రోత్సాహకం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు కరణం శోభమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా శనివారం పాఠశాలలో నగదు ప్రోత్సాహకం అందజేశారు. కరణం గోపాల్ కిషన్ రావు చేతుల మీదుగా ప్రథమ బహుమతిగా అవినాష్ కు రూ.10 వేలు, ద్వితీయ బహుమతి దుర్గాప్రసాద్ కు రూ. 5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు కరణం అనంతరావు, స్థానిక సర్పంచ్ పద్మా జగన్నాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూజాత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.
ఫొటో. 20ఎస్పిటి01 ఫొటో.

## ఇంట్లో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పోతులబొగుడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చాకలి లక్ష్మయ్య (55) అనే వ్యక్తి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత 4 సంవత్సరాల క్రితమే అతని భార్య మృతిచెందగా అతని కుమారులు ఎటువంటి పని చేయకుండా మద్యానికి బానిసై తండ్రి లక్ష్మయ్యతో గొడవ పడేవారు. మనస్థాపానికి గురైన లక్ష్మయ్య శుక్రవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఇంట్లోనే ఉరివేసుకొని మృతిచెందాడు. ఈ విషయమై మృతుడి అన్న చాకలి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో పండిన ప్రతి గింజను కొనాల్సిందే

రాష్ట్రంలో పంజాబ్‌ను మించిన వరి ఉత్పత్తి
ధాన్యం కొనుగోలులో ఎందుకు నిర్లక్ష్యం.?
రైతుల కోసం మరో ఉద్యమనికైనా సిద్ధం
మాజి డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/మెదక్ :** కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కోటా మేరకే ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతులకు తీవ్ర అన్యాయం అని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో పండిన ప్రతి గింజను కేంద ప్రభుత్వం కొనాల్సిందేనని అన్నారు. రాష్ట్రంలో పంజాబ్‌ను మించిన వరి ఉత్పత్తి జరుగుతుందని, ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం ఎందుకని మండిపడ్డారు. మెదక్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి పద్మా దేవేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్ పాలనలో రైతులు ఎదుర్కొన్నా ఇబ్బందులే మళ్లీ తెలంగాణలో కనిపిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో పండిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంతో పోరాడి రైతుల ప్రయోజనాలను కాపాడే శక్తి రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. సన్న వడ్లను 40 రకాలపై బోనస్ ఇస్తామని ప్రకటించి, అనంతరం కేవలం ఏడు రకాలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ విధానాన్ని రద్దు చేసి గతంలో అమలు చేసిన పద్ధతిలోనే యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మెడలు వంచి వారిపై ఒత్తిడి తెచ్చి రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు జరిగేంతవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రైతుల హక్కుల కోసం మరో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో సుమారు 70 శాతం వ్యవసాయ భూముల్లో వరి సాగు జరుగుతోందని, ఆ పంటకు సరైన మార్కెట్, కొనుగోలు హామీ లేకపోతే రైతుల పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. పంజాబ్ ను మించిన స్థాయిలో తెలంగాణలో వరి ఉత్పత్తి జరుగుతోందని, అలాంటి రాష్ట్ర రైతులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులు, బట్టి ఉదయ్, జుబేర్ అహ్మద్, నాయకులు అంజ గౌడ్, లింగారెడ్డి, కృష్ణ గౌడ్, కిషోర్, సాయి, సాయిలు, మోహన్ నాయక్, సాయిలు తదిదతరులు ఉన్నారు.

# 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడని, ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లు మండల కన్వీనర్ పల్లె సంతోష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తున్నాడని, అందుకే రేషనలైజేషన్ పేరుతో 23000 పాఠశాలలను మూసేందుకు కంకణం కట్టుకున్నాడని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న ఏబీవీపీ పాఠశాలల బందుకు పిలుపునిచ్చింది. కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పోలీసుల చొరవతో డ్రైనేజీ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఆలీంపూర్ ప్రభుత్వ పాఠశాల ఎదుట చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న ఓపెన్ డ్రైనేజీ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన చెందిన గ్రామస్థులు సమస్యను స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎస్ఐ సంబంధిత డిప్యూటీ ఇంజనీర్ రాజారాంకు సమాచారం అందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన డీఈ రాజారాం తక్షణమే చర్యలు తీసుకుని డ్రైనేజీ పనులను ప్రారంభించాలని ఆదేశించారు.

గతంలో ఇదే ప్రాంతంలో ఓ చిన్నారి ప్రమాదవశాత్తు మృతిచెందిన ఘటనతో ఈ డ్రైనేజీ గ్రామ ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం పనులు ప్రారంభం కావడంతో విద్యార్థులు, గ్రామస్థులకు ప్రమాద ముప్పు తప్పనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యపై వెంటనే స్పందించిన డీఈ రాజారాం, ఎస్ఐ శ్రీకాంత్‌లకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. యాదాద్రి భువనగిజిల్లా తుర్కపల్లి మండలం నుండి బచ్చన్నపేట మండలానికి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను లింగంపల్లి గ్రామం వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాతే ఇసుక రవాణా చేయాలని ఆయన సూచించారు. మండలంలో అక్రమ ఇసుక రవాణా, నిల్వ, విక్రయాలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలింపు లేదా నిల్వలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## కొడవటూర్ సిద్దేశ్వరాలయం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రముఖ శైవ క్షేత్రమైన కొడవటూర్ సిద్దేశ్వర ఆలయ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి స్పష్టం చేశారు. శుక్రవారం ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నూతన చైర్మన్ ఈదుల కంటి వెంకట్ రెడ్డి, పాలకమండలి సభ్యులు అంకితభావంతో పనిచేసి క్షేత్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్‌గా వెంకట్‌రెడ్డి, డైరక్టర్లుగా నర్సింహులు, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు

## సెక్రెటరీ సన్మానించిన గ్రామపంచాయతీ పాలకవర్గం



**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం గ్రామపంచాయతీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సెక్రటరీకి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్, ఉప సర్పంచ్ రాణి, గోపి వార్డు మెంబర్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని సెక్రటరీ సహకరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంపూర్ణ, శ్రీనివాస్, ఎండుగుల కృష్ణ, సిహెచ్ భాగేష్, బాలమ్మ, లక్ష్మి , కిష్టయ్య, షేకులు, సత్యనారయణ, రాణి శ్రీధర్, యాదగిరి, ప్రవీణ్, హేమలత, యాదగిరి, కారోబార్ ప్రభాకర్ నాయకులు గంగసాని మహేశ్వర్ రెడ్డి, నర్సింలు, సిద్దు, షేకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై ఎంపిడిఒ అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నగరం గ్రామంలో ఘన వ్యర్దాల నిర్వహణపై ఎంపిడిఓ రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు అవగహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా నాలుగు రకాల చెత్తపై అవగాహన కల్పించారు. తడి చెత్త,పొడి చెత్త, శానిటరీ చెత్త ప్రత్యేక హానికర చెత్తను వేయాల్సిన డస్ట్ బిన్స్ వాటి కలర్స్ తో వివిధ రకాల చెత్తను డస్ట్ బిన్స్ లో వేస్తు పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ గ్రామస్తులకు చెప్పారు. అలాగే గ్రామంలో వివిధ ప్రదేశాల్లో గోడల పై ఘన వ్యర్దాల నిర్వహణపై పెయింటింగ్ వేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ అంతంపల్లి సుశీల, ఉప సర్పంచ్ గుగ్లోత్ నాజం, వార్డు మెంబర్స్ లావణ్య, కనకవ్వ, సీనియర్ మెట్ గోపి, గ్రామ పంచాయతీ సిబ్బంది నర్సింలు, తులసీరాం అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రాథమిక పాఠశాల నస్కల్, హరిజన వాడ స్కూల్లో శనివారం రోజున అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ హాజరైనారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సాగరిక మాట్లాడుతూ మన పాఠశాల లో ఈ సంవత్సరం నుండి ఫ్రీ ప్రైమరి తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయమని అన్నారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ గమనించి ఫ్రీప్రైమరి విధ్యార్థులను అందరిని మన పాఠశాలలో చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాది అంజమ్మ లక్ష్మాగౌడ్, ఉప సర్పంచ్ దేవరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మన్మథ, సుమలత, రాజశేఖర్, జాకియా బేగం, రాజయ్య పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకుంఠ రథానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల బిజెపి పార్టీ మాజీ జెడ్పిటిసీ పంజా విజయ్ కుమార్ నందగోకుల్ గ్రామ వైకుంఠ రథానికి తన వంతు సహాయంగా 25,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. సందర్బంగా గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి వైకుంఠ రథన్ లేదని తన వంతు సహాయం చేయాలని అడగగానే స్పందించి 25వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన గొప్ప నాయకుడు అని వారు అన్నారు. దాతగా సహకరించిన పంజా విజయ్ కుమార్ గ్రామ పాలకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు పిట్ల స్వామి, బుర్ర సంతోష్ కుమార్ గౌడ్, ఎనగంటి నరేష్, వార్డు సభ్యులు ఉడెపు కృష్ణ, గ్రామ ప్రజలు పాతూరి బాల్‌రెడ్డి, పిట్ల అంజనేయులు, కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ ఉప సర్పంచ్ గెరిగంటి బాబు, వార్డు మెంబర్స్ ఎల్లం, దుర్గయ్య, బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ పప్పుల సిద్ది రాంరెడ్డి పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలోని ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజులు నియంత్రణ మరియు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శనివారం టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్ ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు ప్రైవేట్ స్కూల్లో చదివించాలని ఆశ ఉంటుందని ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫీజులను విచ్చలవిడిగా పెంచి విద్యార్థులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని వీటిని నియంత్రియాల్సిన బాధ్యత మీపై ఉంటుందని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని లక్ష్మణ్, జీడి నవీన్ గౌడ్, పంపరి శివకుమార్, లు ఉన్నారు.

## గ్యాస్ ఇ కెవైసి తప్పనిసరి

**ప్రజాపక్షం/రేగోడు:** గ్యాస్ వినియోదారులు ఈనెల 30వ తేదీలోగా ఇ కెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని ఇండియోన్ గ్యాస్ యజమాని మొహిజోద్దీన్ శనివారం తెలిపారు వినియోదారులు నేరుగా గ్యాస్ కార్యాలయంలో ఇ కెవైసి చేసుకోవాలని అన్నారు దూర ప్రాంతాల వారు ఫోల్లో ఇండియోన్ వన్ ఆయిల్ ఆప్ డౌన్లోడ్ చేసుకు వాలని ఈకేవైసీ చేసుకోవాలని అన్నారు చేసుకోకపోతే రాబోయే రోజుల్లో గ్యాస్ బుకింగ్ అవదని అన్నారు

## పాఠ్యపుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి కస్తూర్బాగాంధి పాఠశాలలో శనివారం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆద్వర్యంలో జరిగిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా గ్రామసర్పంచ్ బత్తుల శ్రీనివాస్ హాజరై పంపిణీ చేశారు.పాఠశాల సిబ్బందికి బస్ సౌకర్యం సమయానుకూలంగా ఉండే విధంగా రవాణా సౌకర్యం కల్పించాలని తెలుపగా డిపో మేనేజర్ ద్వారా సమయాకూలంగా ఉండేవిధంగా చేస్తానని తెలిపారు.అనంతరం గ్రామంలో వైద్య సిబ్బందిచే నిర్వహించిన వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొనడం జరగింది .

## వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** మండలంలోని పాలంపేట గ్రామంలో గత రెండు రోజుల నుండి పూజలు జరుగుతున్న రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా బ్రాహ్మణులు వేద మంత్రాలు చదువుచుండగా గౌడ కులస్తులం అందరు కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేశారు. మహిళల కోలాటాలు, శివసతుల పూనకాల తో, భజనలు ,నృత్యాలు చేస్తూ రేణుక ఎల్లమ్మ జయ జయ నామ ధ్వనులు స్మరిస్తూ అత్యంత వైభవేతంగా ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులందరూ కార్యక్రమం లో పాల్గొని వీక్షించి పరవశించిపోయారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# యూరియా కోసం నిర్వహించిన రైతన్నల్లా ధర్నా



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి యూరియా బస్తాలు వచ్చిన సమాచారం తెలుసుకున్న అప్పటికే 1000 బస్తాలు బుకింగ్ అయినాయని తెలపడంతో వచ్చిన రైతులు వెంటనే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. సిఎం డౌన్‌డౌన్ వ్యవసాయ అధికారి వెంటనే రావాలని రైతులు నినాదాలు చేశారు. ఇంతలో పోలీసులు ధర్నా వద్దకు వచ్చి రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఎంత ఇబ్బందులు పడుతున్నామో ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేశారు. హ్యాపీ ధర రైతులు నష్టపోతున్నారు తప్ప యూరియా దొరకడం లేదని ప్రభుత్వం వెంటనే ఈ యూరియా యాఫ్ ను తొలగించాలన్ని పాత పద్ధతి విధానంలోనే పట్టా పాస్ బుక్కుల మీద యూరియా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ యాప్ ద్వారా ఫర్టిలైజర్ డీలర్ మరొక్కదందా మొదలుపెట్టారని వారు డిమాండ్ వ్యక్తం చేశారు. ఎస్సై రాజేష్ వచ్చి నచ్చ చెప్పడంతో ధర్నా విరమించారు.

# మందుబాబుల అడ్డాగా ప్రగతి ధర్మారం పార్కు..!

లక్షల రూపాయల ప్రజాధనం నిరుపయోగం..

అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా

మినీ ట్యాంక్‌బండ్

సర్పంచ్ నిర్లక్ష్యంపై స్థానికుల విమర్శలు..



**ప్రజాపక్షం/రామాయంపేట:** గ్రామ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో లక్షలాది రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేసిన పార్కు, మిని ట్యాంకుబండ్ ప్రస్థుతం అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. ప్రజలు కుటుంబ సభ్యులతో సేదతీరాల్సిన ఈప్రాంతం మందుబాబులకు అడ్డాగా మారింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా మందుబాబులు ఇష్టారాజ్యంగా మద్యం తాగుతూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కులోని పచ్చని గడ్డిపై ఎక్కడ పడితే అక్కడ ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు దర్శనమిస్తున్నాయి. అసలు ఇది ప్రజల కోసం ఏర్పాటు చేసిన పార్కా లేకా మందుబాబుల బారా అనే అనుమానం కలుగుతుంది. దీంతో పాటు మినిట్యాంకు బండ్ పరిసరాల్లో ఎక్కడ చూసిన మద్యం సీసాలే కనిపించడంతో అక్కడికి వెళ్లడానికి ప్రజలు భయబ్రాంతులకు గురికావాల్సి వస్తుంది. పార్కులో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను విరగ్గొట్టారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మౌళిక వవతులు క్రమంగా శిథిలావస్థకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది.

# ఆంజనేయస్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షలు అందరిపై ఉండాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సూర్య తండ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి, దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరుపున రూ.51వేలు విరాళంగా ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని అన్నారు. దైవరాధనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గ్రామ దేవతలను పూజించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపిపి జినుగ అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, గుగులోత్ జాజు నాయక్, లేతకుల రంగారెడ్డి, పెరటి యాదవరెడ్డి, మునవత్ నారాయణ, చందు లక్ష్మణ్, విజయ్, మునవత్ శంకర్, మునవత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ వేద పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం నందు వైదిక స్మార్త ఆగమము, తైత్తిరీయ కృష్ణయజుర్వేదాధ్యయనంలో ప్రవేశం కొరకు ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి/సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.

మాతృభాషలో చదవగలిగి, రాయగలిగిన విద్యార్థులు 8 నుండి 12 యేళ్ళ మధ్య వయస్సు గలిగి ఉపనయన సంస్కారం, ఉపాకర్మోత్సర్జనములు పూర్తి ఐనవారు సంధ్యావందనం, అగ్నికార్యం, బ్రహ్మయజ్ఞంలు కంఠస్థం అయివుండి స్వయంగా అనుష్టాన జరుపుకోగలిగిన వారు, 10 సంస్కృత శబ్దములు కంఠస్థం అయివున్న వారు పాఠశాలలో అధ్యయనం చేయుటకు అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారాలను భద్రకాళీ దేవస్థానం, వరంగల్ వారి వేద పాఠశాల యందు ఈ నెల 21 నుండి ఇవ్వబడునని, విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను 27 వరకు వేద పాఠశాల కార్యాలయం నందు అందజేయగలరు.

# ఖాళీ స్థలాల శుభ్రతకు చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని 3వ వార్డులో గృహాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లు తొలగించేలా ప్లాట్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి కోరారు. ఖాళీ స్థలాలలో చెత్త వేయడం వల్ల దుర్గంధం వ్యాపించడంతోపాటు పాములు, విష పురుగుల బెడద పెరుగుతుందన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడంతో దోమల సమస్య అధికమవుతుందన్నారు. యాజమానులు స్థలాలను శుభ్రం చేయకపోతే మున్సిపాలిటీ ద్వారా శుభ్రపరిచి జరిమానాలు విధించాలని విజ్ఞప్తి చేశారు.



# మంత్రి కొండా సురేఖ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మంత్రి కొండా సురేఖ చొరవతో చేనేత కార్మికుల కూలీలను 30 శాతం పెంచుతూ ఉత్తర్వులు మంత్రి సురేఖ విజ్ఞప్తితో తక్షణం స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరుసటి రోజే చేనేత కార్మికుల కూలీలు పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేశారు. చేనేత కార్మికుల అతి పెద్ద సమస్య పరిష్కారం అయ్యిందంటూ సంతోషం వ్యక్తం చేసిన చేనేతకారులు గోపాలస్వామి గుడి జంక్షన్‌లోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద మంత్రి సురేఖ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజశేఖర్, సామల శంకర్, పోరండ్ల సుదర్శన్, ముదిగొండ నాగరాజు, ఆడెపు నాగభూషణం, ఎండి అంకూస్, దాసరి సాంబయ్య, కొంగ రవి, ఆడెపు మార్కండేయ, దేవులపల్లి సమ్మయ్య, అడిగొప్పుల సంపత్, దువ్వల రాజేందర్, యెలుగ సాంబయ్య, పిట్ట రాములు, ఆడెపు రవి, పెండెం రాజేశ్వరి, తదితర సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** చెరువులో చేపల వేటకు వెళ్లి, ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట లో చోటు చేసుకుంది. .ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా యూసుఫ్‌పేట గ్రామానికి చెందిన నర్ర రాములు (48) వ్యవసాయంతో పాటు చేపలు పడుతూ జీవితం గడుపుతున్నాడు. ఈ నెల 18న చేపలు పట్టేందుకు వెళ్తున్నానని చెప్పి వలలు తీసుకొని ఇంటి నుంచి గ్రామంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లాడు. చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల గాలించారు. శుక్రవారం చెరువు కట్ట మీద అతని బట్టలు, చెప్పులు, ఫోన్ కనిపించడంతో గజఈత గాళ్ళతో గాలించగా రాత్రి సమయంలో మృతదేహం లభ్యమైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సర్పంచ్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం..?

పార్కు, మినిట్యాంకు బండ్‌పై అసాంఘీక కార్యకలాపాలు (మద్యం సేవించడం) జరుగుతున్నాయని స్థానిక సర్పంచుకు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిదుల నిర్లక్ష్యం వల్లే మందుబాబులు మరింత రెచ్చిపోతున్నారని, పార్కు, మిని ట్యాంకుబండ్ నిర్వహణను గాలికి వదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు. మహిళలు, పిల్లలు ఈ ప్రాంతానికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. పార్కు, మిని ట్యాంకుబండ్‌పై బహిరంగంగా మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పార్కులో ధ్వంసమైన బెంచీలు, ఇతర సౌకర్యాలను వెంటనే మరమ్మతులు చేసి పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజల విశ్రాంతి, వినోదం కోసం నిర్మించిన ప్రగతి ధర్మారం పార్కు తన అసలు లక్ష్యాన్ని కోల్పోకుండా ఉండాలంటే అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సిద్ధేశ్వర ఆలయానికి రూ.16.38లక్షల ఆదాయం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ శ్రీసిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన ఆలయ హక్కుల బహిరంగ వేలం ద్వారా రూ.16.38లక్షల ఆదాయం సమకూరింది. కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి విక్రయ హక్కును కొడవటూర్‌కు చెందిన గంగం మహేష్ రెడ్డికి రూ.14.01లక్షలకు దక్కించుకోగా, తలనీలాల సేకరణ హక్కును గుంటూరుకు చెందిన దాసరి కిష్టయ్య రూ.2.37లక్షలకు పొందారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో జరిగిన ఈ వేలంలో ఈవో చిందం వంశీ, పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు